కేటీఆర్ రోడ్ షో



మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా బండారి లక్ష్మా రెడ్డి ప్రానిథ్యం వహిస్తున్నారని, అదే స్ఫూర్తితో రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజిగిరి నుంచి పార్లమెంట్‌కు పంపితే జోడెద్ల బండిలాగా ఇద్దరూ ఎంతో అభివృద్ధి చేస్తారన్నారు.ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఉప్పల్: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఉప్పల్ నియోజకవర్గ ఏఈ ఆర్‌వో ఆంజనేయులు తెలిపారు. 1700 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ అందే విధంగా చర్యలు తీసుకున్నామని, 85 ఏళ్ల పైబడిన వారు, పోలింగ్ బూత్‌కు చేరుకోలేని వారికి ఇంటి వద్దే ఓటు వేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2900 మంది తమ ఓటును వినియోగించుకోనున్నారన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే పోలీసులు, సిబ్బంది రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. శనివారం వరకు 157 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తున్నామని 407 మంది బీఎల్‌వోలు, 45 మంది సూపర్‌వైజర్లు, 45 మంది సెక్టార్ సూపర్‌వైజర్లు పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ బరిలో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ప్రతి పోలింగ్‌బూత్‌లో రెండు యూనిట్ల బ్యాలెట్ బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో 407 పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు చెప్పారు.

ప్రతి పీఎస్‌లో సీసీ కెమెరా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దాదాపుగా 977 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణకు హాజరు కాని 25 మందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ వైఫల్యాలే విజయానికి నాంది

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి బాటలు వేస్తాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్ బీఆర్ఎస్ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్‌బాబు, పవన్, వినయ్, అతిక్, పాషా, లక్ష్మణ్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, సతీష్, వెంకటేష్‌యాదవ్, నార్ల సురేష్, రాజు, తిరుపతిరావు, నాందాస్, రాజేష్, రాంబాబు, సులోచన, శ్రీనివాస్, హరిత తదితరులు పాల్గొన్నారు.

మోదీ హయాంలోనే దేశం అభివృద్ధి

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



గౌతంనగర్: ప్రధానమంత్రి మోదీ హయాంలోనే దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరిలోని జైన్ బాలాజీనిలయంలో కాలనీవాసులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో తనను పోల్చుకోనవసరం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు రాజకీయాలంటే యల్ ఎస్టేట్ వ్యాపారం, బ్రోకరిజం, పైరవీలు, డబ్బులు ఖర్చు పెట్టడం మళ్లీ సంపాదించుకోవడానికే సరిపోతుందన్నారు. ప్రధాని మోదీ ఎప్పుడు సేవకుడిని అని చెప్పుకుంటారని, దేశంలో ఆయన చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, ప్రపంచంలో అగ్రగామి దేశంగా అవతరించిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్రం కోసం కొట్లాడానని, మంత్రిగా తాను ఎన్నో సేవలు చేశానన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, నాయకులు వీకె మహేష్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

ఉద్యమనేతను గెలిపించుకోవాలి

కుషాయిగూడ: బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి ఉద్యమనేత ఈటలను గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సమావేశంలో ఈటల సతీమణి జమునతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన కావాలంటే మోదీ తిరిగి ప్రధాని కావాలని దేశ ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారరు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉద్యమ నాయకుడిగా సుపరిచితుడైన ఈటల రాజేందర్ ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈటల జమున కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్, పలు కుల సంఘాల ప్రతినిధులు బేతి, ఈటల జమున సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల మహేష్, బ్రహ్మచారి, రాజేశ్వర్ పటేల్, అపర్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా

మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి



ఓసెన్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి



హెచ్‌బీకాలనీలో ప్రచారం చేస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మల్లాపూర్ ఓసన్నా చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఉనికి కోసమే పాకులాడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మల్కాజ్‌గిరి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ ప్రతినిధి అనిల్ తమస్, ఎనుముల కొండల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, నాయకులు మందముల పరమేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం: ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

హబ్సిగూడ: కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ డివిజన్ కాకతీయ నగర్ కాలనీ సొసైటీ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా అల్పాహార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దోహదపడాలన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కుషాయిగూడ: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఆదివారం ఆదర్శనగర్, ఇందిరగృహకల్ప కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే అప్పులపాలైన తెలంగాణ రాష్ట్రం గాడిన పడుతుందన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ

కుషాయిగూడ: ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ వస్తుందని పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం రాజీవ్‌పార్కు వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కావాలంటే చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. .

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

మేడిపల్లి: సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు.పీర్జాదిగూడ 2వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ శుభాష్ నాయక్,తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువకులు, మహిళలు కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

మేడిపల్లి: టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ఆదివారం పర్వతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. కార్పొరేటర్ స్వాతి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ..డివిజన్ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు అమర్ సింగ్, మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు బొడిగే రాందాస్ గౌడ్ పాల్గొన్నారు.

నేడు ఉప్పల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో..

ఉప్పల్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా సోమవారం ఉప్పల్‌లో రోడ్ షో నిర్వహించనున్నట్లు పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. అందుకు సంబందించిన ఏర్పాట్లను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. సాయంత్రం 7 గంటలకు ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే రోడ్‌షో వరంగల్ జాతీయ రహదారి మీదుగా వీటీ కమాన్ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



అల్వాల్: ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఆదివారం అల్వాల్ వీబీఆర్ గార్డెన్ నుంచి పాదయాత్ర చేస్తూ స్థానికులు అవగాహన కల్పించారు. తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని, దేశ భవిష్యత్తును కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మల్లిఖార్జున్, నిరంజన్, నర్సింహారెడ్డి, వినోద్, శంకర్‌గౌడ్, సుదీప్, కరుణాకర్‌రెడ్డి, మహేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై గళం వినిపిస్తా

స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్



నాగోలు: ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తానని మల్కాజిరిగి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్‌బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్ పరిధిలో వివిధ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని తెలిపారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తన ఫ్లూట్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలోని కృష్ణా కాంప్లెక్స్ కమ్యూనిటీ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయులు వైష్ణవీ ప్రసాద్‌కు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నేతాజీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు శ్రవణ్ యాదవ్, సుధాకర్, సంఘం నాయకులు సుబ్రహ్మణం , శ్రీనివాస్, లక్ష్మణ్, మంజుల, శ్రీవాణి, అరుణ, రాజేశ్వరి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.